క్లుప్తంగా

ఓటమి భయంతో మొసలి కన్నీరు



మంగపేట: ములుగులో బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి వచ్చే ప్రజాదరణను చూసి కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి భయంతో మొసలికన్నీరు కారుస్తుందని రోడ్లు, భవనాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మల్లూరులో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బిల్టు కార్మాగారాన్ని మూసి వేలాది మంది కార్మికులు దానిపై ఆదారపడిన ప్రజల కడుపు కొట్టిందని ఆరోపించారు. ఎన్నికలు ముగిసిన తరువాత అధికారంలోకి రాగానే డిసెంబర్ 09 వరకు కర్మాగారాన్ని తెరిపించి కార్మకులను, స్థానిక ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పాల్గొన్నారు.

ఎన్నిక



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి మున్సిపాలిటీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నట్లు టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు రవి, కార్యదర్శి దశరథరావులు తెలిపారు. భూపాలపల్లి శాఖ అధ్యక్షుడిగా దుగ్గేన స్వామి, ఉపాధ్యక్షుడిగా బండి శ్రీనివాస్, కార్యదర్శిగా వేల్పుల భాస్కర్, సహాయ కార్యదర్శిగా రాసూరి శ్రీనివాస్, కోశాధికారిగా ప్రత్యూష, కార్యనిర్వాహక సభ్యులుగా జాటోత్ కల్‌రామ్, శ్రీనివాస్, విక్రమ్, నారాయణ, కుమారస్వామి, కరీముల్లాఖాన్, రాజశేఖర్ ఎన్నికైనట్లు తెలిపారు.

ఎస్‌టీయూ మండల కమిటీ..



రంగారావు, అధ్యక్షుడు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో శనివారం ఎస్‌టీయూ టీఎస్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్రె ప్రవీణ్, రాష్ట్ర బాధ్యులు మహేందర్ హాజరై యూనియన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వేముల రంగారావు, ఉపాధ్యక్షులుగా మండల శిరీష, ప్రధాన కార్యదర్శిగా ఆరె రమేష్, సంయుక్త కార్యదర్శిగా చంద్రమొగిలి, కోశాధికారిగా వై సురేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహేందర్ తెలిపారు.

నేడు ఎమ్మెల్సీ కవిత రాక



కాటారం: భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(ఆదివారం) కాటారం రానున్నారు. బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు తరుపున నిర్వహించే ప్రచార కార్యక్రమంలో కవిత పాల్గొననున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో కవిత మాట్లాడనున్నారు. కవిత రాకను పురస్కరించుకొని ఘన స్వాగతం పలకడానికి బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. కాటారం సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్ సభాస్థలాన్ని శనివారం పరిశీలించారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



వెంకటాపురం(ఎం): మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



కొండాయి జంపన్నవాగులో నడుచుకుంటు వెళ్తున్న బడే నాగజ్యోతి

● ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

వెంకటాపురం(ఎం): ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ ములుగు ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇంచెర్ల ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వెంకటాపురం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షత వహించగా ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోను ప్రతి గడపగడపకు తీసుకవెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మూడు మండలాల ఇన్‌చార్జ్ సాంబారి సమ్మారావు, నాయకులు గై అశోక్, బుర్ర సమ్మయ్య, పోరిక హర్జినాయక్, చంటి భద్రయ్య, కూరెళ్ల రామాచారి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే నాగజ్యోతిని గెలిపిస్తాయి

ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సూర్యనేని మురళీధర్‌రావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీదేవిపేటలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగజ్యోతి గెలుపుకోసం కార్యకర్తలు ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించాలన్నారు.

ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకుంటా..

ఏటూరునాగారం: ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకుంటామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మినరసింహారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బడే నాగజ్యోతి కొండాయి, మల్యాల, చిన్నబోయినపల్లి, దొడ్ల, పెద్ద వెంకటాపురం గ్రామాల్లో పర్యటించారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కొండాయి, మల్యాల గ్రామానికి జంపన్నవాగులో రెండు కిలోమీటర్ల వెళ్లి ప్రచారాన్ని చేపట్టారు. వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కోట నర్సింహులు, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సర్దార్‌పాషా, నాయకులు ప్రదీప్‌రావు, మల్లారెడ్డి ఉన్నారు.

అభివృద్ధికి అడ్డుగా మారిన ఎమ్మెల్యే

నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే ధనసరి అనసూయ అడ్డుగా మారిందని జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం రాత్రి ఏటూరునాగారం మండల కేంద్రంలో రోడ్డు షోలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే సీతక్క కల్లబొల్లిమాటలు చెబుతుందని, రకరకమాటలు చెబుతూ సింపతి తెచ్చుకుంటుందన్నారు.

నగదు, మద్యం రవాణా చేస్తే కేసులు



టేకుమట్ల: కారును తనిఖీ చేస్తున్న పోలీసులు



వాజేడులో..

టేకుమట్ల: ఎన్నికలు నేపథ్యంలో గ్రామాలకు మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేస్తామని స్టాటిక్ సర్వే లైన్ రిపోర్ట్ సభ్యులు అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలోని రామకృష్ణాపూర్ శివారులో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి పలు వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితులను విచారించి వదిలిపెట్టారు. ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు ప్రశాంత వాతవరణం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్, కానిస్టేబుల్ వేణు, ఏఈఓ రాహుల్, రెవెన్యూ సిబ్బంది సమ్మయ్య ఉన్నారు.

వాహనాల తనిఖీ

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసుల శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులోని బ్యాగులను సోదాలు చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మందును పిచికారీ చేస్తున్న సిబ్బంది

పలిమెల: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది తెలిపారు. మండల కేంద్రంలో శనివారం అనారోగ్యంతో ఉన్న పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జనగామ ప్రవీణ్ ఇంటికి వెళ్లి అనారోగ్య వివరాలు తీసుకున్నారు. గ్రామంలోని మురికి కాల్వలను పరిశీలించి దోమల నివారణ మందును పిచికారీ చేశారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడమిక్ బృందంతో పాటు డాక్టర్లు ప్రమోద్ కుమార్, రాఘురాన్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

వాజేడు: మండల పరిధిలోని మండపాక గ్రామం వద్ద హోటల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండటంతో ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండపాక గ్రామానికి చెందిన కుంచాల కోటమ్మ హోటల్లో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తుందని తెలిపారు. సమాచారం మేరకు అక్కడి వెళ్లి పట్టుకోవడంతో పాటు ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

జంగేడు పాఠశాలలో మాక్ పోలింగ్



మాక్‌పోలింగ్‌ను సందర్శిస్తున్న డీఎస్పీ రాములునాయక్



ఓటు వేస్తున్న విద్యార్థి

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించి పోలింగ్ విధానంపై అవగహన కల్పించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు బాలశౌరెడ్డి అధ్యక్షతన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు రాంధన్, హేమలత ల పర్యవేక్షణలో పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. సాధారణ ఎన్నికలల్లో నియమించే పోలింగ్ సిబ్బంది, ఏజెంట్లను ఏర్పాటు చేసి విద్యార్థులతో బ్యాలెట్ విధానంలో ఓట్లు వేయించారు. ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను గెలుపొందినట్లుగా ప్రకటించారు. ఈ మాక్ పోలింగ్‌ను స్థానిక డీఎస్పీ రాములునాయక్, ఏసీఈజీ రవీందర్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారులు లక్ష్మణ్, కిషన్‌రావు, రాజగోపాల్ సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిచారు.

స్వయం పరిపాలన దినోత్సవం

మహదేవపూర్: మండల కేంద్రంలోని గ్రీన్‌ఉడ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠలు బోధించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంచాలి



బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

వెంకటాపురం(ఎం): విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని తొలిమెట్టు ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి ప్రభాకర్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పాలంపేట ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం కోకిల శ్రీరంగం అధ్యక్షతన పీటీఎం (పేరెంట్స్ టీచర్ మీటింగ్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తే తరగతికి ఒకరి చొప్పున బెస్ట్ పేరెంట్స్‌ను ఎంపిక చేసి బహుమతులు అందించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల పురోగతిని ఎప్పటికపుడు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, నరసింహస్వామి, వేణు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సాగర్

మొగుళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ అప్పం సాగర్ మాట్లాడుతూ.. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యం 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. తాలు, రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

‘ఆదివాసీలపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు’



నినాదాలు చేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: ఆదివాసీ సంఘాలపై పలు పార్టీలకు చెందిన నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆదివాసీ రాష్ట్ర నాయకుడు పొడెం బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీల చట్టాలను రక్షించాల్సిన నాయకులు విరుద్ధంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. కొప్పుల రవి, నర్సింహమూర్తి, బాలకృష్ణ, సాయిబాబా, రాంచందర్‌రావు, సారయ్య, శోభన్, కృష్ణ, శ్రావణ్, శ్రీకాంత్ రాజబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఎస్ఎస్ తాడ్వాయి: పరామర్శిస్తున్న జగదీశ్



మొగుళ్లపల్లిలో..

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన మొక్క దుర్గయ్య కుమార్తె ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకుడు జగదీశ్ పార్టీ నాయకులతో కలిసి శనివారం పరామర్శించారు. అలాగే బీఆర్‌ఎస్ పార్టీ నాయకురాలు మాచార్ల సమ్మక్క మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క, మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య, ఎంపీటీసీ కుక్కల శ్రీనివాస్, ఉప సర్పంచులు ఇంద్రాసేనారెడ్డి, రతన్‌సింగ్, నాయకులు బాపిరెడ్డి, బండారి చంద్రయ్య, ఎనగంటి భద్రయ్య, గజ్జెల సమ్మయ్య ఉన్నారు.

గణేష్‌పల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరరావు, కరట్లపల్లి ఆగమ్మ ఇటీవల పలు కారణాలతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను శనివారం రాష్ట్ర రైతు రుణ విమోషన్ కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట గణేష్‌పల్లి సర్పంచ్ తిప్పారపు యుగేందర్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు, ఎడ్లే వెంకటేశ్వరరావు , రవి, బాబురావ, కృష్ణారెడ్డి ఉన్నారు.

కేసీఆర్‌తోనే జిల్లాల ఏర్పాటు



భూపాలపల్లి అర్బన్: ప్రచారంలో మధుసూదనాచారి, వెంకటరమణారెడ్డి



శాయంపేట: ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర జ్యోతి

● మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి

భూపాలపల్లి అర్బన్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాడి సీఎంగా కేసీఆర్ అయిన తరువాతనే చిన్న జిల్లాలు ఏర్పడినట్లు శాసన సభ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీ, రాంనగర్ కాలనీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనచారి మాట్లాడుతూ.. నాడు కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి నేడు జిల్లా కేంద్రగా మారి దినదిన అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం సీఎం కేసీఆరే అన్నారు. చిన్న జిల్లాలు ఏర్పాటు చేసి పరిపాలన సౌలభ్యం చేశాడన్నారు. గత 10 ఏళ్లుగా భూపాలపల్లి పట్టణంతో పాటు నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఆగం చేసే పార్టీలను గెలిపిస్తే నష్టం జరుగుతుందన్నారు. భూపాలపల్లి అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బస్వారాజు సారయ్య, గ్రంథాలయ కమిటీ చైర్మన్ బుర్ర రమేష్, నాయకులు జనార్దన్, హరీష్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, రాజబాబు, తిరుపతమ్మ పాల్గొన్నారు.

శాయంపేట: రైతుల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని సాదోనిపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్‌పల్లి, నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతిసింగారం గ్రామాల్లో శనివారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగలంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, మాయమాటలకు మోసపోవద్దని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, సర్పంచ్‌లు మమతసంపత్, లావణ్యరాజు, వనమ్మవీరస్వామి, మాజీ భాయివెంకట్రాంనాయక్, రాజేష్, సంజీవరావు, సుమలతరమణారెడ్డి, ఎంపీటీసీ ఉమారఘుసింగ్, ఉపసర్పంచ్ సుమన్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

మొగుళ్లపల్లి: మండలంలోని పర్లపల్లి గ్రామంలో గండ్ర వెంకటరమణారెడ్డి కోడలు గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మళ్లీ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, సర్పంచ్ జోరుక ప్రేమలత, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, మోటె ధర్మారావు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: పర్లపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి



రేగొండ: ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గండ్రను భారీ మెజారిటీతో గెలిపించాలి

రేగొండ: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు భిక్షపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలో ముందు వరుసలో నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుమలత భిక్షపతి, జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, నాయకులు పాపిరెడ్డి, అశోక్ రెడ్డి, తిరుపతి, నరేష్, అంజి, శ్రీకాంత్, అక్బర్, లింగారెడ్డి, చంద్రారెడ్డి, కిషన్ పాల్గొన్నారు.

బీజేపీతోనే ఉచిత విద్య, వైద్యం



భూపాలపల్లి రూరల్: మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి



శాయంపేట: మాందారిపేటలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

● బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

శాయంపేట : రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం అందించడం బీజేపీతోనే సాధ్యమవుతుందని భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం, మాందారిపేట, నర్సింహులపల్లి, గట్లకానిపర్తి గ్రామాల్లో శనివారం బీజేపీ భరోసా యాత్రలో భాగంగా ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, అసెంబ్లీ కోకన్వీనర్ రవికిరణ్, మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తహరాపూర్ సర్పంచ్ మౌనిక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలి

భూపాలపల్లి రూరల్: కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని, నిజాయితీగా ఎలాంటి అవినీతి లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని యాదవ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే అయిన తర్వాత సింగరేణి కార్మికులకు ఇన్‌కం టాక్స్‌లో కట్ అయిన డబ్బులని వాపస్ ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. భూపాలపల్లి జిల్లాకేంద్రానికి ఇంజనీరింగ్, మైనింగ్ కళాశాలతో పాటు రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, రైల్వే కనెక్టివిటీని తెప్పిస్తామని కీర్తిరెడ్డి హామీచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..

రేగొండ: మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నకోడెపాక, బాలయ్యపల్లి, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఎమ్మెల్యేగా పురుషులనే గెలిపించారని, ఒకసారి తనను గెలిపిస్తే మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. బీజేపీ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. సర్పంచ్‌లు నిశిధర్‌రెడ్డి, ప్రసాద్‌రావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సర్వోత్తమరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజు, మల్లేష్ పాల్గొన్నారు.